# రక్షిత

ఎమ్వీ రజ్యలక్ష్మి



ఖరీదైన కళ్యాణమంటపం. ఖరీదైన మనుషులు. అందరూ విధిగా హృదయాలను ఇంటి వద్దే వదిలేసి వచ్చిన మనుషులు. ఖరీదైన కుర్చీల్లో కూర్చుని రాక్షసానందంతో తిలకిస్తున్నారు. భయంతో రక్షిత మొహాన ఉన్న మేకప్ స్వేదం రూపంలో జారిపోతోంది. తన చుట్టాలు ఒక్కరూ లేరు. ధైర్యం చెప్పే నేస్తాలు ఒక్కరూ రాలేదు...కాదు...రానివ్వలేదు.

మాంగల్యం కట్టమని పంతులు గారు అదేదో భాషలో చెప్పాడు. వినాయక్ మొహం క్రూరమైన నవ్వొకటి వెలిసింది. తాళిబొట్టు రెండు చేతుల్తో పట్టుకొని తన మెళ్ళో కట్టబోతుండగా చూసింది రక్షిత. అది తాళి కాదు...తాడు! సూపర్ ఎలాస్టిక్ ప్రాపర్టీ వున్న తాడు. చూస్తుండగానే అది బారెడు పొడవు సాగింది. బాగా లేవెక్కింది. అది వినాయక్ చేతుల్లోంచి తన మెడలోకి...మూడు ముళ్లు కాదు...మూడు చుట్లు...తాడు బిగుసుకుంది. ఊపిరి అందటం లేదు. రెండు కొసల్నీ పట్టుకుని గట్టిగా లాగాడు వినాయక్.

'కెవ్వు'మని కేకపెట్టి లేచి కూర్చుంది రక్షిత. పక్క మంచం మీద పడుకున్న దుర్గమ్మ ఉలిక్కిపడి లేచింది. పక్కనే కూర్చొని తల నిమిరింది. మంచినీళ్ళూ, మరి కాస్త ధైర్యమూ అందించి కూతుర్ని పీడకల భయం నుంచి బయటపడేసింది.

ఆ రోజు జరిగిన సంఘటన కళ్లముందు కదుల్తుంటే తిరిగి నిద్ర పట్టలేదు రక్షితకు.

ఉదయం తను హాల్లో కూర్చొని చదువుకుంటుండగా ఇంటి ముందు ఓ కారొచ్చి ఆగింది. దాన్లోంచి ఆమె తండ్రి, మరో వ్యక్తి దిగారు. ఆ వ్యక్తి నల్లగా, లావుగా, ఎత్తుగా ఉన్నాడు.

డైటింగ్ లేక పెరిగిన బొజ్జ, నల్ల కళ్లద్దాలు రె(బ్లె)డ్ కలర్ సూటు, మీసంలోని మొహం వెగటుగా అనిపిస్తోంది. నడుస్తున్న తీరులోని నిర్లక్ష్యం భయం పుట్టిస్తోంది. తను లోపలికి తప్పుకోగానే హాల్లో కూర్చున్నారు ఇద్దరూ. నాన్న లోపలికి వచ్చి అమ్మతో ఏదో అన్నాడు. కాసేపటికి అమ్మ ట్రేలో కాఫీ కప్పుల్తో తనవద్దకొచ్చి తీసికెళ్లి ఇద్దరికీ ఇమ్మని చెప్పింది.

కప్పు చేతికందిస్తుంటే తనవైపు అదోలా చూస్తూ "యువర్ స్వీట్ నేమ్" అన్నాడు. "రక్షిత" తను చెప్పింది.

"అయామ్ వినాయక్" అన్నాడు ఆబగా తన అందాలు ఆరగిస్తూ.

తిరిగి అతనొక్కడే వెళ్లిపోయాడు కారులో. మనసంతా అదోలా అయింది. తండ్రి వంటగదిలో వున్న అమ్మతో ఏదో చెప్పి, చుట్ట కాల్చుకుంటూ బయటికి వెళ్లిపోయాడు.

విషయం ఏమిటని తను తల్లిని గట్టిగా నిలదీస్తే లోపల్లోపల కుమిలిపోతున్న ఆమె చెప్పలేక చెప్పింది.

వినాయక్ మంచి ఆస్తిపరుడట. ఏడేళ్ల క్రితం అయిన పెళ్లి నిరుడు పెటాకులయిందట. విడి కాగితాలు కూడా తీసుకున్నారట. అతను చెప్పడమే తన వయస్సు ముప్ఫయ్యేడని! అసలతని గతం ఏమిటో, విడిపోవడం వెనుక

అతడి పాత్ర ఏమిటో ఏమీ తెలుసుకోకుండానే అతగాడు చాలా మంచివాడని నాన్నగారి కితాబు. తను అతనికి అర్జెంటుగా నచ్చేసిన 'అదృష్టం' దృష్ట్యా తనను అతనికిచ్చి పెళ్లి చెయ్యడమనేది అయ్యవారి స్థిర నిర్ణయమట.

ఆ సమయంలో కృష్ణ బావ గుర్తు రావటం కాకతాళీయం కాదు. అక్క ఎంత అదృష్టవంతురాలు కాకపోతే కృష్ణబావలాంటి మంచి మనిషి భర్తగా దొరుకుతాడు? అక్కను చేసుకునే రోజు నాన్న వెక్కిరించిన బావగారి మూడంకెల జీతం ఇప్పుడు అయిదు వేలకు చేరుకుంది. ఎవర్నీ దేహి అని అర్థించే అవసరం లేకుండా హాయిగా గుంటూరులో వేరే కాపురం పెట్టారు.

పెళ్ళయ్యాక బావ ఒక్కనాడైనా ఇంటికి రాలేదు. మొన్న దీపావళికి తన ఫ్రెండ్ వాణీ వాళ్ళింటికెళ్తే ఎంత ముచ్చటేసిందని! ఇల్లంతా పండగ సందడి తాండవించింది. వాణీ వాళ్ళమ్మ రాక రాక వచ్చిన అల్లుడి కోసం రకరకాల పిండివంటలు చేసింది. పిల్లలు ఇల్లంతా తిరిగి అల్లరి పెడుతున్నారు. కావాలని వాణి వాళ్ళ బావగార్ని చిలిపి చేష్టలతో భలే ఏడిపిస్తుంది. అన్నం తినేముందు కాళ్లు కడుక్కోమని తిరునాళ్లలో కొన్న బుల్లి ప్లాస్టిక్ చెంబుతో నీళ్ళిస్తుంది. బావగారి కోసం తను ప్రత్యేకంగా తయారు చేసిన కూరను రెండు ముక్కలు వడ్డించి, రుచి అడుగుతుంది. పంచదార, కారమూ,ఉప్పూ దిట్టంగా దట్టించిన ఆ ముక్కల రుచి చెప్పలేక ఆయన మనసులోనే మనసారా ఏడ్చుకుంటూ వాణి తలమీద మొట్టుతుంటే, వాళ్ళమ్మ వచ్చి వాణీని మందలిస్తుంటే, వాణి వాళ్ళ బావగార్ని 'వెవ్వెవ్వె' అంటూ వెక్కిరించే దృశ్యం ఎంత అద్భుతంగా ఉంటుందో?!

ఏనాడైనా పండక్కి తన తండ్రి 'రా అల్లుడూ!' అంటూ ఒక్క కార్డు ముక్కన్నా రాశాడా? ఎలా రాయగలడు? పదిహేనెకరాల పొలం తాగుడికీ, పేకాటకీ హారతి పట్టిన ఘనుడాయె! కాపురానికెళ్తున్న కూతురికో కానుక ఇవ్వాలన్న ఇంగితం లేని జడుడాయె! భార్య తింటుందో, పస్తులే ఉంటుందో తెలియదు. చిన్న కూతురు చదువుకు ఫీజులెలా కడుతుందో తనకనవసరం. సారా దుకాణం చిన్నిల్లు, పేకాట, పెద్దిల్లు!

వారం క్రితం గుంటూరు వెళ్లినప్పుడు తనతో బావ అన్నమాటలు గుర్తొచ్చాయి. "సృజన్‌సేన్ అని నాకు బాగా ఫ్రెండ్. ఎలాంటి దురలవాట్లూ లేవు. సున్నితమైన వ్యక్తి. మధ్య తరగతి కుటుంబం. మంచి ఉద్యోగం. ఇక్కడికి వచ్చినప్పుడు వాడు నిన్నోసారి చూశాడు. మనకిష్టమైతే నిన్ను తను చేసుకుంటానని సంవత్సరం క్రితమే నాతో అన్నాడు. నేను నీ చదువు పూర్తి కావాల్సిందేనని గట్టిగా చెప్పాను. తను ఆగుతానన్నాడు. అన్నట్లుగానే ఇంతవరకూ ఎలాంటి ప్రయత్నాలూ చేయలేదు. ఇప్పుడు వాళ్ళమ్మ పరిస్థితి రేపో మాపో అన్నట్టుగా వుంది. నీకు నెల రోజుల్లో ఎగ్జామ్స్. వాడేమో పదే పదే నా చుట్టూ తిరిగి బతిమాలుతున్నాడు. కావాలంటే పెళ్లి కాగానే ఎగ్జామ్స్ అయ్యేంత వరకూ వేరే ఉండి చదువుకోమంటున్నాడు. ప్చ్...నేనేటూ చెప్పలేక పోతున్నాను. అలాగని ఇంకా ఈ విషయం నాలోనే దాచుకుంటే రెండు జీవితాలకూ అన్యాయం చేసినవాణ్నవుతానేమోనని భావించి చివరికి నీతో అంటున్నాను."

తను తీవ్రంగా ఆలోచించింది. ప్రస్తుతం తనున్న దిగ్బంధ వాతావరణంలో అంతకన్నా సానుకూల పవనం వీచే అవకాశం లేదు. తండ్రి




## ఎలుకల సేవ

భయం అంటే ఏమిటి? భయం కలిగినప్పుడు ప్రాణి ఎలా ప్రవర్తిస్తుంది! బ్రెయిన్‌లో ఏ భాగం భయానికి స్పందిస్తుంది? భయం కలగకుండా చూడటం ఎలా? ఒకవేళ భయం కలిగితే దానికి చికిత్సా విధానం ఏమిటి?...ఇలాంటి ప్రశ్నలకి సమాధానాలు వెతుకుతున్న వైద్య శాస్త్రజ్ఞులు పోర్టోరికో నగరంలో రీసెర్చ్ లేబరేటరీలో ఎలుకల మీద చేసిన ప్రయోగాల్లో వింతైన జవాబు వెలుగులోకి వచ్చింది!

ఎలక్ట్రిక్ షాక్ వల్ల వచ్చే శబ్దాన్ని కండిషన్డ్‌గా ఎలుకలకి వినిపించినప్పుడు అవి భయంతో బిర్రబిగుసుకు పోయాయట! అదే విధంగా (ప్రాణ భయం లేదని) 'ఆల్ క్లియర్ సిగ్నల్'ని అందించినప్పుడు అవి రిలాక్స్ కాగలిగాయిట! బ్రెయిన్ ముందు భాగంలో స్టిమ్యులేట్ అయిన సిగ్నల్‌ని అందించినప్పుడు ఎలుకలు సంపూర్ణంగా భయం నుంచి విముక్తి చెందినట్టు శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. అంటే, ఏ మందూ వాడకుండా ఫిజియలాజికల్‌గా (స్పర్శ జ్ఞానంతో) భయాన్నించి విముక్తి కలిగించవచ్చని నిర్ధారణ అయింది. ఈ రీసెర్చ్‌లో ఎలుకలు శాస్త్రజ్ఞులకి ఎంతో ఉపకారం చేసిపెట్టాయి. మనుషుల్లో స్టిమ్యులేటెడ్ 'సేఫ్టీ సిగ్నల్స్'ని పొందుపరచటం సుసాధ్యమని ఈ ప్రయోగాల వల్ల తెలుస్తోంది.

**- తటవర్తి రామచంద్రరావు**






**పార్టీలో "సభ్యులు" ఎందుకు?**

"ముడుపులు" తాలూకు "కలెక్షన్స్" చూసుకోవడానికి!

✳ ✳ ✳

**"కరెంటుబిల్లు" అందుకున్న వాడు ఎప్పుడు "మూర్ఛ"బోతాడు?**

అసలు ఇంటికి "కనెక్షనే" లేనప్పుడు!

✳ ✳ ✳

**స్కూళ్లల్లో "రాత బల్లలు" దేనికి?**

స్టూడెంట్లు "పిచ్చి రాతలు" రాయడానికి!

✳ ✳ ✳

**"బ్లాక్ మార్కెట్" దేనికి?**

గంటల్లో "మేడ" కట్టడానికి!

✳ ✳ ✳

**"ప్రెస్ మీట్" దేనికి?**

"ఇంద్రుడూ-చంద్రుడూ" అని పొగడటానికి!

✳ ✳ ✳

**"అభిమాన సంఘాలు" ఎందుకు?**

హాలు బయట "బ్యానర్లు" కట్టడానికి!

✳ ✳ ✳

**ఇంటి ముందు "పూల మొక్కలు" దేనికి?**

"మేకలు" మేయడానికి!

✳ ✳ ✳

**"కోతి పిల్ల"కీ, "చంటి పిల్ల"కీ "తేడా" ఏమిటి?**

ఒకటి రక్కుతుంది-మరొకటి కక్కుతుంది!

✳ ✳ ✳

**ఇంట్లో "కరెంటు" దేనికి?**

"బిల్లు" అందుకున్నప్పుడు ఘొల్లుమనడానికి!

✳ ✳ ✳

**"సింహాద్రి పవర్ ప్లాంట్" ఎందుకు?**

"విగ్రహ పుష్టి"కి!

❋

వద్దన్నా, మిషన్ కుట్టి మరీ చదువు కొనసాగిస్తోంది. ఆయన తన అసమర్థతను కప్పి పుచ్చుకోవటానికి 'ఆడపిల్లకు డిగ్రీలు ఎందుకు?' అని తిడుతూ ఎన్నిసార్లు చదువు మాన్పించాలని చూశాడో లెక్కలేదు. ఆయన మాట విన్లేదని ఆఖరికి తనతో మాట్లాడ్డం మానేశాడు. అంత కఠిన హృదయాన్ని మోసుకుంటూ రోజా ఎలా తిరగ్గలడో తనకర్థం కాదు.

మొన్నటికి మొన్న ఒక తెల్లవారు ఝామున మూడు దాటేక పేకాట పక్కలోంచి లేచి ఇంటికి చేరుకున్నాడు నాన్న. గేటు తీసి, లోపలికొచ్చి, వరండాలో తన కోసం సిద్ధం చేసిన మంచంమీద పడుకోబోతూ గదిలో లైటు వెలుగుతూ ఉండడం చూసి లోపలికొచ్చాడు. తను యంత్రంలా మిషన్ కుడుతోంది. తలెత్తి ఆయన మొహంలోకి చూసింది. ఏ భావమూ లేదు.

ఒక్కసారి ఆప్యాయంగా 'ఎందుకు తల్లీ ఇంత కష్టపడుతున్నావు?' అని అడిగితే 'ఎగ్జామ్ ఫీజు కట్టడానికి రేపు లాస్ట్ డేట్ నాన్నా! అలాగే బస్ పాస్ తీసుకోవాలి. ఇంగ్లీషు టెక్స్ట్ బుక్ ఇంతవరకూ కొనలేదు. కనీసం రేపు టెస్ట్ పేపరైనా కొనుక్కోవాలి. అందుకే శాంతమ్మగారి పెళ్లి బట్టలన్నీ అడిగి మరీ తీసుకొని రాత్రి ఎనిమిదింటి నుంచి కుడుతూనే వున్నాను' అని చెప్పాలని మనసెంతగా ఆరాటం చెందిందో!

ఇప్పుడు బావ చెప్పిన విషయం విని తల్లే కాదు, కట్నం బాధ తప్పిందని తండ్రి కూడా సంతోషంగా పెళ్లికి ఒప్పుకుంటారని ఇల్లు చేరి, తల్లి ద్వారా తండ్రికి సమాచారం చేరవేసింది.

తన ఊహ తప్పయింది.

తన కూతురికి అల్లుడు సంబంధం చూట్టమేమిటంటూ మండిపడ్డాడు. ' ఆ విధంగా నా చేతగాని తనాన్ని ఎత్తి చూపుతాడా?' అంటూ అగ్గి మీద గుగ్గిలమయ్యాడు. అయిదు పైసలు సంపాయించలేడు గానీ అహానికేం తక్కువ లేదు. అందుకే వినాయక్ లాంటి శాల్తీకైనా అంటగట్టాలని చూస్తున్నాడు.

ఇంకెంత కాలం ఈ ఊబిలో కొట్టుమిట్టాడాలి?

ఇంకెంత కాలం ఇన్ని రకాల హింసను నిశ్శబ్దంగా భరించాలి?

తెగించకపోతే నిప్పులపై నడక తప్పదు. తెలిసి తెలిసీ భవిష్యత్తునెందుకు అంధకారం చేసుకోవాలి?

అందుకే-తెగించాలి. తనకు తానే తన సంకెళ్లను తెంచుకోవాలి.

అంటే 'రక్షితో రక్షతి రక్షితః' - అన్నమాట!

అంత ఉద్వేగంలోనూ తన ఊహకు నవ్వొచ్చింది. చెంపల మీదుగా ధార కట్టిన కన్నీళ్లనూ తుడుచుకుంది. గాఢనిద్రలో ఉన్న తల్లివైపు జాలిగా, క్షమాపణపూర్వకంగా చూసింది.

కొన్ని పుస్తకాలు, ఒక జత బట్టలు ఓ బ్యాగ్‌లో సర్దుకుంది.

దూరంగా తొలి కోడి కూత వినిపించింది. మరో 10 నిమిషాల్లో గుంటూరుకు ఫస్ట్ బస్ బయల్దేరుతుంది.

మెల్లగా గడియతీసి, వరండాలోకొచ్చింది.

గురక పెట్టి నిద్రపోతున్న తండ్రి వంక కసిగా, అసహ్యంగా చూసి, బయటికి నడిచింది. ఇన్నాళ్లూ మనసుని కమ్మేసిన చీకటి తెరలు విడిపోతూ తొలి వేకువ రేఖలు విచ్చుకొంటుండగా, సరికొత్త సూర్యోదయం వైపు అడుగులు వేసింది...రక్షిత!

❋